నవంబర్ 18, 2002

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.51

విదేశీ మారకం అధికృత డీలర్‌లందరికీ

మహాశయా,

**ప్రయివేట్ విదేశీ పర్యటనలకు విదేశీ మారకం విడుదలలో పెరుగుదల**

మే 3, 2000 నాటి భారత ప్రభుత్వ ప్రకటన సం. జిఎస్ఆర్. 381(ఇ) షెడ్యూల్ III లోని 2వ అంశం ప్రకారం (నేపాల్, భూటాన్‌లకు తప్ప) ఏదయినా దేశానికి ఒకటి లేదా అంతకు మించి ప్రయివేట్ పర్యటన కోసం, ఒక కాలెండర్ సంవత్సరంలో నివాసి వ్యక్తులకు యుఎస్ 5000 లేదా తత్సమాన మొత్తానికి మించి విదేశీ మారకాన్ని విడుదల చేయడానికి అధీకృత వ్యక్తులు (ఎపిలు) రిజర్వు బ్యాంకు నుంచి ముందుగా అనుమతి తీసుకోవలసి ఉంటుంది.

2. తదుపరి సరళీకరణ చర్యగా పైన పేర్కొన్న పరిమితిని యుఎస్ డాలర్ 10,000/- లకు లేదా తత్సమాన మొత్తానికి పెంచడం జరిగింది. పైన పేర్కొన్న పరిమితికి మించే విదేశీ మారకం విడుదల కోసం వచ్చిన దరఖాస్తులను అధీకృత వ్యక్తుల ద్వారా సంబంధిత రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి సమర్పించాలి.

3. అధీకృత వ్యక్తులు, ఈ సర్క్యులర్‌లోని అంశాలను ఆయా విభాగాల దృష్టికి తీసుకెళ్లాలి.

4. ఈ సర్క్యులర్‌లో ఉన్న ఆదేశాలను విదేశీ మారకం నియంత్రణ చట్టం 1999 (42 ఆఫ్ 1999) సెక్షన్ 10(4), సెక్షన్ 11(1)లకు లోబడి జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్